



బందరులోని అసైన్డ్ భూమి



అసైన్డ్ వెనుక అసలు కథ

వివాదాస్పదంగా బందరులోని అసైన్డ్ భూములకు పట్టాల వ్యవహారం

- ఎన్నికల ముందు అధికార పార్టీ నాయకుల హడావుడి
- రెవెన్యూ అధికారులపై విపరీతమైన ఒత్తిడి
- బదిలీపై వెళ్లిన అధికారితో పాత తేదీలతో సంతకాలు
- డబ్బులివ్వాలని బడాబాబుకు ఆఫర్లు
- కుదరకపోవడంతో ఆయన భూమి పంచే యత్నం

మచిలీపట్నంలో అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చే ప్రక్రియ మరింత వివాదాస్పదమవుతోంది. ఐదేళ్లుగా గుర్తురాని పట్టాలు అధికార పార్టీ నాయకులకు ఎన్నికల ముందు గుర్తురావడం, రెవెన్యూ అధికారులపై ఒత్తిడి పెంచడం, పట్టాలపై సంతకాలు చేయాలంటూ బదిలీపై వెళ్లిన ఓ అధికారిని బెదిరిస్తుండటం వెనుక ఏదో జరుగుతోందనే అనుమానాలు కలుగుతున్నాయి. తాజాగా ఓ బడాబాబు వద్ద అడిగినంత ముడుపులు అందని కారణంగా కానూరులోని సదరు వ్యక్తి భూమిని అధికార పార్టీ నాయకుడు పేదలకు పట్టాల కింద ఇస్తున్నారనే ఆరోపణలూ వెల్లువెత్తుతున్నాయి.

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : బందరు మండలం కానూరు గ్రామంలో మడ అడవులున్న ప్రాంతంలో 200 ఎకరాలకు పైగా భూమిని మత్స్యకారులు, ఇతరుల పేరిట పట్టాలిస్తామంటూ అధికార పార్టీ నాయకులు చేస్తున్న ప్రకటనల వెనుక పెద్ద కథే నడిచిందని తెలుస్తోంది. అడిగినంత నగదు ఇవ్వలేదనే కారణంతోనే ఓ బడాబాబు భూమిని పేదలకు పంచేందుకు రంగం సిద్ధం చేశారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇందుకోసం అధికారులతో కూడా ప్రకటనలు చేయిస్తుండగా, అవసరమైతే ఎన్నికల నోటిఫికేషన్‌ను ఆలస్యంగా విడుదల చేయిస్తామని కూడా చెబుతుండటం విడ్డూరం.

అధికారులపై ఒత్తిడి

మచిలీపట్నం మండలంలో 12,311 ఎకరాల అసైన్డ్ భూమి ఉన్నట్టు గుర్తించారు. ఈ భూమిని అర్హులైన పేదల పేరున పట్టాలు ఇవ్వాలని గత ఏడాది మే 22వ తేదీన బందరు పోర్టు పనుల శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో చెప్పించారు. అసలు భూమి యజమానులు ఎవరు, ప్రస్తుతం ఆ భూమి ఎవరి చేతుల్లో ఉంది అనే అంశంపై సర్వే చేయించారు. 2,183 ఎకరాల భూమి 1,570 మంది అసలు రైతులు లేదా వారి వారసులు సాగు చేసుకుంటున్నట్లు తేల్చారు. 9,729 ఎకరాలు ఇతరుల స్వాధీనంలో ఉన్నట్లుగా గుర్తించారు. 387 ఎకరాల భూమి అసైన్‌మెంట్ చేయడానికి అవకాశం లేదని తేల్చారు. ఈ ప్రక్రియలో భాగంగా రెవెన్యూ అధికారులపై అధికార పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ఒత్తిడి తెచ్చారు. వారానికో సమావేశం ఏర్పాటుచేసి అసైన్డ్ భూములకు సంబంధించి రైతులకు నోటీసులు జారీ చేయాలని ఒత్తిడి పెంచారు.

పాత అధికారి.. పాత తేదీ సంతకాలు

ఈ వ్యవహారం ఇప్పట్లో తుదిదశకు రాదని, నోటీసులపై సంతకాలు చేయడం కుదరదని ఇటీవల వరకు మచిలీపట్నం మండలంలో పనిచేసిన ఓ అధికారి చెప్పినట్లు సమాచారం. అయితే, ఈ అధికారి గతంలో చేసిన తప్పులను ఎత్తిచూపి నోటీసులపై 'సంతకాలు చేయకుంటే మీపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తాం' అని బెదిరింపులకు దిగినట్లు సమాచారం. ఆ అధికారి ఇతర మండలానికి బదిలీపై వెళ్లినా పాత తేదీలతో నేటికీ అసైన్డ్ భూములకు సంబంధించిన నోటీసులపై సంతకాలు చేయిస్తున్నట్లు రెవెన్యూ ఉద్యోగులు చెప్పుకొంటున్నారు. అధికార పార్టీ నాయకులు రెండు రోజులకోసారి వీఆర్వోలతో సమావేశాలు ఏర్పాటుచేసి అసైన్డ్ భూములకు సంబంధించి రైతులకు నోటీసులు జారీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారు. ఈ వ్యవహారం పేదలకు మేలు చేస్తుందా, లేక పెద్ద ఎత్తున అసైన్డ్ భూములను కొనుగోలు చేసి, లేదా ఆక్రమించుకుని సాగు చేస్తున్న బడాబాబులకు మేలు చేస్తుందా అనే అంశంపై అనేక అనుమానాలు నెలకొన్నాయి. బందరు మండలంలోని పోలాటితిప్ప, కొత్తపల్లెతుమ్మలపాలెం, తాళ్లపాలెం, కానూరు, పెదపట్నం, పల్లెతుమ్మలపాలెం, కోన, రుద్రవరం, గుండుపాలెం, చిన్నాపురం, వాడపాలెం గ్రామాల్లో 9,729 ఎకరాల అసైన్డ్ భూమి అసలు భూమి యజమానుల చేతుల్లో కాకుండా ఇతరుల చేతుల్లో ఉన్నట్టుగా రెవెన్యూ సిబ్బంది గుర్తించారు. భూమి పట్టాదారులు లేదా వారి వారసులు, ప్రస్తుతం భూమిని సాగుచేసుకుంటున్న వారికి ఫారం-1, 2ను జారీ చేసి, వారి నుంచి సాధ్యమైనంత త్వరగా సంజాయిషీ రాబట్టాలని వీఆర్వోలపై ఒత్తిడి పెంచుతున్నారు.

రూ.4 కోట్లకు బేరం పెట్టారు : మాజీమంత్రి కొల్లు రవీంద్ర

బందరు మండలంలో అసైన్డ్ భూములకు మళ్లీ పట్టాలు ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే ప్రజలను ప్రలోభ పెడుతున్నారని మాజీమంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం టీడీపీ ఎంపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్నాయని, 5 రోజుల్లో నోటిఫికేషన్ విడుదలవుతున్న తరుణంలో అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెబుతున్నారన్నారు. ఇంతకాలంగా బందరు మండలంలోని అసైన్డ్ భూములకు ఎందుకు పట్టాలు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ అంశంలో భీమవరానికి చెందిన రాజుల వద్ద ఎంతెంత బేరం పెట్టారో, రూ.4 కోట్లు ఎవరి వద్ద అడిగారో తన వద్ద పూర్తి సమాచారం ఉందని చెప్పారు. అన్ని సాక్ష్యాలు బయట పెడతామన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చాక విచారణ చేయించి, బట్టలు ఊడదీసి నిలబెతామని, కంగారు పడవద్దని కొల్లు హెచ్చరించారు.

కరుణించు మేరీమాత..



గుణదలమాత శతాబ్ది మహోత్సవాలు శనివారం రెండోరోజూ ఘనంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో గుణదల పరిసరాలు కిక్కిరిసిపోయాయి. కొండ కింద ప్రార్థనామందిరంలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం భక్తులు కొండపై గుహ వద్ద మరియమాతను దర్శించి శిఖరాగ్రాన ఉన్న శిలువ వద్దకు చేరుకుంటున్నారు.

- 4లో..

జనసేన జెండా దిమ్మె ఏర్పాటులో ఉద్రిక్తత

తొలగించాలని చూసిన పోలీసులు

- పోలీసులకు, జనసేన నాయకులకు మధ్య వాగ్వాదం
- నాయకులు బండ్రెడ్డి, బండి రామకృష్ణ అరెస్టు
- మచిలీపట్నం పోలీస్ స్టేషన్ వద్ద నిరసన

- 4లో..



జెండా దిమ్మె వద్ద బైఠాయించిన జనసేన నాయకుడు బండి రామకృష్ణతో మాట్లాడుతున్న డీఎస్పీ నాగరాజు



ఆస్వస్థతకు గురైన పిల్లలను పరామర్శిస్తున్న కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణరావు

ఇంజక్షన్ వికటించి ఏడుగురు చిన్నారులకు అస్వస్థత

మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో ఘటన

- ఐసీయూకు తరలించి అత్యవసర చికిత్స
- కుదుటపడిన చిన్నారుల ఆరోగ్యం

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : జిల్లా సర్వజన ఆసుపత్రిలో ఇంజక్షన్ వికటించి ఏడుగురు చిన్నారులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందారు. తమ పిల్లలకు ఏ క్షణంలో ఏం జరుగుతుందోననే భయంతో వణికిపోయారు. వైద్యుల పర్యవేక్షణలో ప్రత్యేక చికిత్స చేయడంతో చిన్నారుల ఆరోగ్యం కుదుటపడింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతూ 17 మంది చిన్నారులు రెండు రోజులుగా జిల్లా సర్వజన ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్నారు. శుక్రవారం రాత్రి 8 గంటల సయంలో వీరికి అమాక్సిన్ పొటాషియం క్లావులనేట్ ఇంజక్షన్ ఇచ్చారు. అరగంట వ్యవధిలో ఇంజక్షన్ చేయించుకున్న ఆయాన్షి, యోషిత, వర్షిత, నాగమణికంఠ, ఎండీ రేహన్, గాయత్రి, పార్థు అనే చిన్నారులకు చలి, జ్వరం అధికమైంది. దీంతో ఆసుపత్రిలో అలజడి నెలకొంది. పిల్లలకు ఇంజక్షన్ చేశాకే ఇలా అయ్యిందని తల్లిదండ్రులు వైద్యులకు తెలిపారు. దీంతో వైద్యులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఏడుగురు వైద్యులను ఆసుపత్రికి పిలిపించి తీవ్ర అస్వస్థతకు గురైన చిన్నారులను ఐసీయూకు తరలించారు. దీంతో శుక్రవారం రాత్రి 11.30 గంటలకు చిన్నారుల ఆరోగ్యం కుదుటపడింది. మోతాదుకు మించి ఇంజక్షన్ డోస్ ఇవ్వడంతో పిల్లలు అస్వస్థతకు గురయ్యారా, లేక మరేమైనా కారణాలు ఉన్నాయా అనే అంశంపై వైద్యులు ఆరా తీస్తున్నారు.

పిల్లలు ఆరోగ్యంగానే ఉన్నారు : రమేశ్‌కుమార్, సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్

పిల్లలకు ఇచ్చిన ఇంజక్షన్ సరైనదేనని, కాలపరిమితి కూడా పూర్తికాలేదని ఆసుపత్రి సూపరింటెండెంట్ రమేశ్‌కుమార్ తెలిపారు. అయినా ఈ సంఘటనపై విచారణకు కమిటీ వేశామన్నారు. అస్వస్థతకు గురైన ఏడుగురు పిల్లల ఆరోగ్యం నిలకడగానే ఉందని, ఎలాంటి ఆందోళనకు తావులేదన్నారు. పూర్తిగా కోలుకున్నాక ఇంటికి పంపుతామన్నారు.

కొల్లు, కొనకళ్ల పరామర్శ

ఇంజక్షన్ వికటించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పిల్లలను మాజీమంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నాసిరకం ఇంజక్షన్ చేయడం వల్లే పిల్లలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారన్నారు. ఈ ఇంజక్షన్‌ను సరఫరా చేసిన సాయి ఫార్మాస్యుటికల్ కంపెనీ వైసీపీ నాయకుల అనుయాయులదేనన్నారు. కమీషన్లకు కక్కుర్తిపడి వైఎస్ జగన్ ప్రభుత్వం నాసిరకం ఇంజక్షన్లను సరఫరా చేస్తోందని చెప్పారు. సాయి ఫార్మా కంపెనీపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేయాలని కోరారు.

నేడు శ్రీకృష్ణదేవరాయల తెలుగు జైత్రయాత్ర మహోత్సవం

- 4లో..

కంటికి కనిపించవా..



మైలవరం పట్టణంలోని మార్కెట్ యార్డు ఎదురుగా నిర్మితమవుతున్న కట్టడమిది. సీఆర్‌డీఏ అధికారులు కూల్చేశామని చెబుతున్నది దీనినే..



సర్వే నెంబర్ 523-అక్రమ లే అవుట్‌లోని నిర్మాణం (పై ఫొటో). సర్వే నెంబర్ 524లో అక్రమ లే అవుట్‌లో పనులు (కింద ఫొటో). ఈ రెంటినీ కూడా కూల్చేశామనే పేర్కొన్నారు



సర్వే నెంబర్ 306, 307లోని ఈ లే అవుట్ కూడా సీఆర్‌డీఏ కూల్చేసిన లిస్టులో ఉన్నదే..

భూమంతర్

మైలవరంలో అక్రమ లే అవుట్లపై సీఆర్‌డీఏ అబద్ధాలు

కాసులు దండిగా ముట్టజెబితే చాలు.. లేనివి ఉన్నట్టుగా.. ఉన్నవి కూల్చేసినట్టుగా సీఆర్‌డీఏ అధికారులు ప్రజల కళ్లకు గంతలు కడతారు. మైలవరంలో ఇష్టానుసారంగా వెలుస్తున్న అక్రమ లే అవుట్లపై పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు ఈ పనే చేశారు. అక్రమ లే అవుట్లపై వస్తున్న ప్రజా ఫిర్యాదులను కప్పిపుచ్చడానికి వాటిని కూల్చేశామని అబద్ధాలు చెబుతున్నారు. ఈ అబద్ధాల వెనుక రూ.కోట్లు చేతులు మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

- ప్రజా ఫిర్యాదుల నేపథ్యంలో కూల్చేశామని కప్పిపుచ్చే కబుర్లు
- వాస్తవానికి అక్రమ లే అవుట్లపై చర్యలు శూన్యం
- యథేచ్ఛగా ప్లాట్ల అమ్మకాలు..
- ఫ్లాట్లు కూడా నిర్మాణం
- పంచాయతీ, సీఆర్‌డీఏ అధికారుల మిలాఖత్‌తో నిర్మాణాల్లో జోరు
- లైసెన్స్‌డ్ ఇంజనీర్ సహకారంతో రూ.కోట్ల ముడుపులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : మైలవరంలోని సర్వే నెంబర్ 306/307లో దాదాపు ఆరు ఎకరాల విస్తీర్ణంలో అనధికారిక లే అవుట్‌పై ఇటీవల సీఆర్‌డీఏ అధికారులకు అనేక ఫిర్యాదులు అందాయి. ఇది అక్రమ లే అవుట్ అని పంచాయతీ అధికారులు ఒక బోర్డు పెట్టి చేతులు దులుపుకొన్నారు. ఆ తర్వాత బోర్డు మాయమైంది. ఈ అక్రమ లే అవుట్ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నిస్తే.. విచారణకు డాక్యుమెంట్లు తీసుకుని రావాలని నోటీసులిచ్చామని, కఠిన చర్యలు తీసుకుంటామని లిఖితపూర్వక వివరణ ఇచ్చి వదిలేశారు. వాస్తవమేమిటంటే.. అందులో ప్లాట్లు వేసి అమ్ముకోవటం కూడా జరిగిపోయింది. ఈ అనధికార లే అవుట్‌లోని ప్లాట్ల అమ్మకంలో స్థానిక పంచాయతీ, సీఆర్‌డీఏ అధికారులకు భారీగా వాటాలు వెళ్లాయన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే, సర్వే నెంబర్ 523లో ఎకరం విస్తీర్ణంలో దానపత్రాలు పంచాయతీకి సమర్పించి అనధికారిక లే అవుట్ వేశారు. ఈ దానపత్రాలతో ఆ స్థలాన్ని రోడ్డుగా చూపించుకున్నారు. పంచాయతీకి దానపత్రం ఇస్తే ఆ స్థలాన్ని పంచాయతీకి స్వాధీనం చేయాల్సి ఉంటుంది. అలా స్వాధీనం చేయకుండానే అందులో అనధికార నిర్మాణం తలపెడుతున్నారు. దీనిని కూల్చేశామని అధికారులు చెబుతున్నా వాస్తవానికి బేస్‌మెంట్ పనులు పూర్తయ్యాయి. తదుపరి దశ పనులు జరుగుతున్నాయి. సర్వే నెంబర్ 524లో మరో పరిస్థితి. ఎలాంటి దానపత్రాలు లేకుండానే అక్రమ కట్టడాన్ని నిర్మిస్తున్నారు. అలాగే, మైలవరం పట్టణం మార్కెట్ యార్డు ఎదురుగా మరోచోట అక్రమ నిర్మాణం జరుగుతోంది. దానిని కూడా కూల్చేసినట్టుగా సీఆర్‌డీఏ అధికారులు చూపారు. వాస్తవానికి వీటిని కూల్చలేదు. మరి ఎవరి కళ్లకు గంతలు కట్టడానికి అక్రమ కట్టడాలను కూల్చేశామని అబద్ధపు సమాచారం చేస్తున్నారో సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ చెప్పాలి.

లైసెన్స్‌డ్ ఇంజనీర్ పాత్ర

విజయవాడ-చత్తీస్‌గడ్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-30) విస్తరణ, విజయవాడ-ఖమ్మం గ్రీన్‌ఫీల్డ్ హైవే (ఎన్‌హెచ్-163జీ) నిర్మాణం జరుగుతుండటంతో మైలవరం పట్టణ పరిధిలో లే అవుట్లు, నిర్మాణ రంగం విస్తరిస్తోంది. దీనిని సీఆర్‌డీఏ అధికారులు తమ అవినీతికి ఏటీఎంగా మార్చుకున్నారు. గన్నవరం, మైలవరంలో హైవే పక్కన నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నా పట్టించుకోవట్లేదు. ఇటీవల కాలంలో మైలవరం పట్టణ పరిధిలో అక్రమ కట్టడాలు, లే అవుట్లు జోరుగా వెలుస్తున్నాయి. వీటిపై కలెక్టరేట్‌లో జరుగుతున్న స్పందనకు కుప్పలు తెప్పలుగా ఫిర్యాదులు వస్తున్నాయి. వీటిపై కలెక్టర్ ఢిల్లీరావు విచారణకు ఆదేశించారు. మైలవరం మాజీ ఈవో ఒకరి ప్రోద్బలంతో, సీఆర్‌డీఏ అధికారుల సహకారంతో ఈ అక్రమ కట్టడాలు, లే అవుట్లు వెలుస్తున్నాయి. ఇందులో స్థానికంగా ఉన్న ఒక లైసెన్స్‌డ్ ఇంజనీర్ పాత్ర కూడా ఉంది. తాజాగా అక్రమ కట్టడాలను కూల్చినట్టుగా సీఆర్‌డీఏ అధికారులు ఇచ్చిన సమాచారం వెనుక ఈ లైసెన్స్‌డ్ ఇంజనీర్ హస్తం ఉన్నట్టుగా తెలుస్తోంది. అక్రమ కట్టడాలను కూల్చేసినట్టుగా సీఆర్‌డీఏ అధికారుల ద్వారా సమాచారం ఇప్పించి, చాపకింద నీరులా అక్రమ నిర్మాణాలు, లే అవుట్లకు సహకరించాడు. ఈ వ్యవహారంలో సీఆర్‌డీఏ అధికారులకు రూ.కోట్ల ముడుపులు అందాయన్న ఆరోపణలు వస్తున్నాయి.



గుణదల చర్చి పరిసరాల్లో కిటకిటలాడుతున్న క్రైస్తవులు



కొవ్వొత్తులు వెలిగిస్తున్న భక్తులు



బిషప్‌గ్రాసీ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో వేదికపై సమష్టి దివ్యపూజాబలి సమర్పిస్తున్న గురువులు

మరియమాతకు వందనం

లూర్దుమాత నామస్మరణతో మార్మోగిన గుణదల కొండ ● రెండో రోజుకు శతాబ్ది మహోత్సవాలు

గుణదల, ఫిబ్రవరి 10: యేసును నమ్ముకుని జీవిస్తున్న ప్రతి ఒక్కరి హృదయంలో గుణదలమాత కొలువై ఉండాలని శ్రీకాకుళం కథోలిక పీఠం బిషప్ రాయరాల విజయకుమార్ అన్నారు. గుణదలమాత శతాబ్ది మహోత్సవాలు శనివారం రెండోరోజుకు చేరుకున్నాయి. బిషప్ గ్రాసీ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన వేదికపై నుంచి ఆయన సందేశమిచ్చారు. నేటితరం యువత మరియమాతను ఆదర్శంగా తీసుకుని జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. నిర్వహించుకుంటున్న 100 వసంతాల వేడుకల వెనుక గుణదల మేరీమాత పుణ్యక్షేత్రం అభివృద్ధికి ఎంతో మంది పీఠాధిపతులు, గురువులు కృషి దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం శతాబ్ది వేడుకల పూజా పీఠంపై విజయవాడ కథోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, మొన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ తోట సునీల్‌రాజు డయోసిస్‌కు చెందిన మరో 80మంది గురువులతో కలిసి సమష్టి దివ్య పూజాబలిని సమర్పించారు. పూజ అనంతరం బిషప్ రాయరాల విజయకుమార్ కథోలిక భక్తులకు పవిత్ర దివ్య సత్ప్రసాదాన్ని అందజేశారు. రెండోరోజు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో గుణదల కొండపైకి వెళ్లే మార్గాలన్నీ కిటకిటలాడాయి.





దివ్యపూజాబలి అనంతరం భక్తులకు దివ్యసత్ప్రసాదం అందజేస్తున్న గురువు



మోకాళ్లపై కొండ ఎక్కుతున్న భక్తురాలు, ఉత్సవాలకు తరలివచ్చిన క్రైస్తవులు

జగన్‌రెడ్డి అరాచకాలపై లోకేశ్

పూరించిన నాదమే శంఖారావం

» మాజీ మంత్రి కొనకళ్ల నారాయణ

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 10: సీఎం జగన్‌రెడ్డి అరాచకాలపై నారా లోకేశ్ పూరించిన నాదమే శంఖారావమని టీడీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు అన్నారు. టీడీపీ పార్లమెంటు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్రతో కలిసి ఆయన మాట్లాడారు. 40 రోజుల్లో 120 నియోజకవర్గాల్లో ఆదివారం నుంచి శంఖారావం పేరుతో లోకేశ్ పర్యటిస్తున్నారన్నారు. రోజుకు మూడు నియోజకవర్గాలలో శంఖారావం కార్యక్రమం ఉంటుందన్నారు. శంఖారావం ద్వారా వివిధ ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను తెలుసుకుంటారని తెపాఆరు. టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకువెళతామన్నారు.

ప్రజాధనంతో సభలకు వైసీపీ సిద్ధం: కొల్లు రవీంద్ర

ప్రజాధనంతో సిద్ధం సభలను వైసీపీ నిర్వహిస్తోందని కొల్లు రవీంద్ర ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల్లో 34 మంది ఎమ్మెల్యేలే హాజరవడం జగన్‌పట్ల ఎమ్మెల్యేలకున్న విశ్వసనీయతను తెలియజేస్తోందన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే రానున్న ఎన్నికల్లో ప్రజలు పళ్లు ఊడగొడతారన్నారు. జనసేన-టీడీపీ పొత్తు ప్రజలు కోరుకున్నదేనన్నారు. ఐదేళ్ల పాటు జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ప్రత్యేక హోదాపై కేంద్రంపై ఒత్తిడి తేలేదన్నారు. అధికారంలోకి వచ్చాక పేర్ని అక్రమాలు బయటకు తీస్తామన్నారు. ఎన్నికల తర్వాత పేర్ని నాని డ్రైవర్‌గా, కొడాలి నాని క్లీనర్‌గా మారిపోతారన్నారు.

శంఖారావంతో కదలనున్న వైసీపీ పునాదులు: నెట్టెం

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 10: యువగళంతో రాష్ట్రంలో అధికార పార్టీకి వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి కదలిక తెచ్చిన నారా లోకేశ్ ఆదివారం నుంచి ప్రారంభించనున్న శంఖారావంతో వైసీపీని పునాదులతో పెకలించబోతున్నారని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం అన్నారు. రోజురోజుకీ వైసీపీ గ్రాఫ్ పడిపోతోందని, ఈ శంఖారావంతో ఆ గ్రాఫ్ మరింత దిగజారిపోతోందని, రాష్ట్రంలో అధికార మార్పుకు ఇది సంకేతమని ఆయన అన్నారు.



కోమరవోలులో పాదయాత్ర చేస్తున్న వర్ల కుమార్‌రాజా

కొద్దిరోజుల్లో వైసీపీ ప్రభుత్వం అంతం

» సిద్ధం సభల్లో పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధమంటున్నారు సీఎం

» ఆయనే ఓ పెద్ద పెత్తందారుడు: వర్ల కుమార్‌రాజా

పామర్రు, ఫిబ్రవరి 10: రాష్ట్రంలో వైసీపీ రాక్షసపాలన సాగిస్తోందని, అన్ని వర్గాల ఉసురు పోసుకుంటోందని, మరికొద్దిరోజుల్లో ఆ ప్రభుత్వానికి అంతం తప్పదని టీడీపీ పామర్రు నియోజకవర్గ ఇన్‌చార్జి వర్లకుమార్‌రాజా హెచ్చరించారు. ప్రజాసమస్యల పరిష్కార సాధన కోసం ఐదురోజుల నుంచి టీడీపీ-జనసేన ఆధ్వర్యంలో మండలంలో నిర్వహిస్తున్న పల్లెబాట పాదయాత్ర కొమరవోలు నుంచి శనివారం ప్రారంభమైంది. పాదయాత్ర జమీగొల్వేపల్లి వరకు కొనసాగింది. జమీగొల్వేపల్లిలో నిర్వహించిన సభలో కుమార్‌రాజా మాట్లాడారు. రాష్ట్రానికి రాజధాని లేని రాష్ట్రంగా చేసిన ఘనుడు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని, ఆయన ఇటీవల నిర్వహిస్తున్న సిద్ధం సభల్లో పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం అంటున్నారని, దేశంలోని రాజకీయనాయకుల్లో ఆయన కంటే డబ్బున్న నాయకుడు, పెద్ద పెత్తందారు ఎవరూ లేరని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. పామర్రు నియోజకవర్గంలో వైసీపీ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్, టీడీపీ నేతలు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, వల్లూరిపల్లి గణేష్, కాకరాల హరిబాబు, పెనుమాక లక్ష్మణరావు, యెర్నేని అరవింద్, వల్లభనేని వెంకటరత్నం, వీరంకి గురుమూర్తి, మండపాక శంకర్‌బాబు పాల్గొన్నారు.

మరుభూమికి దారేదీ..

» ఆక్రమణలు, ముళ్లకంచెలతో మూసుకుపోయిన పులిగడ్డ శ్మశానవాటిక మార్గం

» పాతిక అడుగుల ఎత్తు కరకట్టపై నుంచి నిలువుగా మృతదేహాన్ని దించుకుంటూ శ్మశానవాటికకు తీసుకెళ్లే దుస్థితి

అవనిగడ్డ రూరల్, ఫిబ్రవరి 10: పులిగడ్డ శ్మశానవాటికకు వెళ్లాలంటే 25 అడుగుల ఎత్తు ఉన్న కరకట్టపై నుంచి నిలువుగా శవాన్ని కిందకు మోసుకుంటూ తీసుకెళ్లాల్సి వస్తోంది. దానిక తోడు ఆక్రమణలు, ముళ్లకంచెలతో మార్గం మూసుకు పోయింది. తాజాగా గ్రామస్థుడు అరిగ సువర్ణరావు(59) శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని శనివారం స్మశానవాటిక తీసుకెళ్లటానికి గ్రామస్థులు చాలా ఇబ్బందిపడ్డారు. ఓ వైపు పెరిగిన ముళ్ల కంపలను తొలగించుకుంటూ దారిని సరిచేసుకుంటూ శ్మశానవాటికకు మృతదేహాన్ని తీసుకెళ్లారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్మశానవాటిక అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తున్నట్లు ఓ వైపు ఆర్భాటంగా ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు ఇలా ఉన్నాయని, పాలకులు స్పందించి మార్గం సుగమం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



ఇబ్బంది పడుతూ మృతదేహాన్ని తీసుకెళుతున్న గ్రామస్థులు



తొలగించిన చోటే..

భాస్కరపురంలో జెండా దిమ్మె వద్ద బైఠాయించిన జనసేన నాయకులు

జనసేన జెండా దిమ్మె

» భాస్కరపురంలో మళ్లీ దిమ్మెను నిర్మించిన జనసేన నాయకులు
» తొలగించేందుకు మునిసిపల్ అధికారులు, పోలీసుల రాక
» పోలీసులకు, జనసేన నాయకులకు మధ్య వాగ్వివాదం
» దిమ్మె వద్దే బైఠాయించి, అక్కడే భోజనాలు చేసిన నాయకులు
» బండి రామకృష్ణ, నాయకుల అరెస్టు, స్టేషన్‌కు తరలింపు
» మచిలీపట్నంలో ఉద్రిక్తత

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 10: ఇటీవల భాస్కరపురంలో జనసేన జెండా దిమ్మెను మునిసిపల్ అధికారులు తొలగించారు. శనివారం అదే ప్రదేశంలో నూతన జెండా దిమ్మెను జనసేన నాయకులు నిర్మించారు. ఆ దిమ్మెను తొలగించేందుకు మునిసిపల్ అధికారులు, పోలీసు బలగాలతో వచ్చారు. దీంతో పోలీసులకు, జనసేన కార్యకర్తలకు మధ్య వాగ్వివాదం జరిగింది. ఉద్రిక్తత చోటు చేసుకుంది. మూడు గంటల సేపు జెండా దిమ్మె వద్ద జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, నాయకులు గడ్డం రాజు, కొట్టె వెంకట్రావు, మాదివాడ రాము, మైఖేల్ తదితరులు ఆందోళనకు దిగారు. అక్కడే బైఠాయించారు. జెండా దిమ్మె వద్దే రోడ్డుపైనే భోజనాలు చేశారు. దీంతో డీఎస్పీ నాగరాజు, సీఐలు, ఎస్ఐలు బండి రామకృష్ణ, గడ్డం రాజు, కొట్టె వెంకట్రావును అరెస్టు చేసి మచిలీపట్నం పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్లారు. తమ నాయకులను అరెస్టు చేయొద్దంటూ కార్యకర్తలు పోలీసు జీపులకు అడ్డుపడ్డారు.

పేర్ని నాని ఆదేశాలతోనే..

● దిమ్మె తొలగించాలని అధికారులొచ్చారు
● ఈ దిమ్మెతొలగిస్తే నగరంలో 50 దిమ్మెలు నిర్మిస్తాం
● బండి రామకృష్ణ హెచ్చరిక

ఎమ్మెల్యే పేర్ని నాని కనుసన్నల్లో అధికారులు పనిచేస్తున్నారని, ఆయన ఆదేశాలతోనే జెండా దిమ్మె తొలగించేందుకు అధికారులు వచ్చారని జనసేన మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ విమర్శించారు. ఎవరికీ అడ్డు లేకుండా జెండా దిమ్మను నిర్మించామన్నారు. ఈ జెండా దిమ్మను తొలగిస్తే నగరంలోని 50 డివిజన్లలో జెండా దిమ్మలు నిర్మిస్తామన్నారు. కక్ష సాధింపు చర్యలు సరికాదన్నారు. కార్యకర్తలను రెచ్చగొట్టే ధోరణిలో మునిసిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. పలు ప్రాంతాల్లో రోడ్లను ఆనుకుని వైసీపీ నాయకులు జెండా దిమ్మెలు నిర్మించారని, వాటిని తొలగిస్తారా అని బండి రామకృష్ణ, కొట్టె వెంకట్రావు, గడ్డం రాజు ప్రశ్నించారు.

దిమ్మెను తొలగిస్తే తీవ్ర పరిణామాలు: బండ్రెడ్డి రామకృష్ణ

జెండా దిమ్మె నిర్మించిన ప్రదేశాన్ని జనసేన ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ వచ్చారు. నూతనంగా నిర్మించిన జెండా దిమ్మను తొలగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మచిలీపట్నం పోలీసుస్టేషన్ వద్ద జనసేన నాయకులతో కలిసి నిరసన ప్రదర్శన నిర్వహించారు. తర్వాత అరెస్టు చేసిన నాయకులను సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.



హైదరాబాద్‌లో పవన్‌కల్యాణ్‌ను కలిసిన వెనిగండ్ల రాము

మర్యాదపూర్వకంగా..

గుడివాడ: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో శనివారం టీడీపీ గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెనిగండ్ల రాము మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛమిచ్చి పవన్‌ను శాలువతో సత్కరించారు. గుడివాడ రాజకీయాలపై ఇద్దరూ చర్చించారు. గుడివాడలోని జనసేన నాయకులు, కార్యకర్తలు తనకు సహకారం అందిస్తున్నారని, ఈసారి ఎన్నికల్లో టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి విజయం తథ్యమని వివరించారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ నిర్లక్ష్యానికి తావు లేకుండా అందరినీ సమన్వయపరుచుకుని ముందుకు వెళ్లాలని పవన్ సూచించినట్లు వెనిగండ్ల తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

» ఎన్నికల సన్నద్ధతపై వీసీలో సీఈవో ముఖేశ్‌కుమార్ మీనాతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

కృష్ణలంక, ఫిబ్రవరి 10: త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్‌కుమార్ మీనా శనివారం సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, ఆర్డీఈవో బీహెచ్ భవానీశంకర్ కలిసి కలెక్టర్ హాజరయ్యారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై సీఈవో మార్గనిర్దేశనం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్ ఢిల్లీరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తుది ఓటర్ల జాబితా అనంతరం వివిధ ఫారాల పరిష్కారం, పోలింగ్ స్టేషన్‌లలో కనీస వసతుల కల్పన, ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు, భద్రతా సిబ్బందికి శిక్షణ, నియోజకవర్గాల వారీగా రూట్లు, అవసరమైన వాహనాలు ఏర్పాటు, కమ్యూనికేషన్ ప్రణాళిక, సాంకేతిక వినియోగ ప్రణాళికరల అమలుకు చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహిస్తాం

» కృష్ణా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ

అవనిగడ్డ, ఫిబ్రవరి 10: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ తెలిపారు. అవనిగడ్డ డీఎస్పీ కార్యాయాలన్ని, పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ శనివారం పరిశీలించారు. అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల సమస్యలు, సున్నితమైన గ్రామాల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు స్వేచ్ఛగా ఎన్నికల ప్రచారం నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా తమను సంప్రదించవచ్చునని ఎస్పీ సూచించారు. డీఎస్పీ మురళీధర్, సీఐ త్రినాథ్, ఎస్సై రమేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌ది అవివేక పాలన: చింతమనేని

హనుమాన్‌జంక్షన్, ఫిబ్రవరి 10: "సీఎం జగన్ అవివేక పాలన చేస్తున్నారు. దీంతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. అమ్మ ఒడి పేరుతో తల్లులను మోసం చేసి గద్దె నెక్కారు. సీఎం జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి." అని ప్రజలను దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. శనివారం ఏపూరు గ్రామ పరిధిలోని నూజివీడు, ఏలూరు రోడ్డుల్లో బాబు ష్యూరిటీ -భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చింతమనేనికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. వ్యాపార సముదాయాలు, వర్తక దుకాణాలకు వెళ్లి టీడీపీ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీ పథకాలపై పజల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. టీడీపీ పెదపాడు మండల అధ్యక్షుడు లావేటి శ్రీనివాసరావు, జనసేన దెందులూరు నియోజకవర్గ సమన్వయకర్త ఘంటసాల వెంకటల్క్ష్మి, స్థానిక నాయకులు వేమూరి శ్రీనివాసరావు, వడ్డి వాసవి, మట్టాశ్రీనివాసరావు, వడ్డి భార్గవ్, గుడికపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



జంక్షన్‌లో కరపత్రాలు పంచుతున్న చింతమనేని



నిమ్మకూరులో ఎన్టీఆర్-బసవతారకం విగ్రహాలకు నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

పుణ్యదంపతులకు నివాళి

పామర్రు, ఫిబ్రవరి 10: బీజేపీ రాష్ట్ర అధక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పామర్రు నియోజకవర్గంలో పల్లెకు పోదాం కార్యక్రమం ప్రారంభించేందుకు విచ్చేసిన సందర్భంగా శనివారం ఆమె స్వగ్రామమైన నిమ్మకూరుకు విచ్చేశారు. గ్రామంలోని ఆమె తల్లిదండ్రులు ఎన్టీఆర్-బసవతారకం విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఆమెకు గ్రామస్థులు, బంధుమిత్రులు స్వాగతం పలికారు. అనంతరం మొవ్వ మండలంలోని కోసూరు, కాజ గ్రామాల్లో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ బూత్ కమిటీ సమావేశంలో పాల్గొని పార్టీ బలోపేతానికి అనుసరించాల్సిన విధివిధానాలను నాయకులు, కార్యకర్తలకు వివరించారు.

మధ్యాహ్న భోజనం తిన్న ఇరవై మంది విద్యార్థులకు కడుపునొప్పి

» అరిపిరాల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఘటన

» బడికి కొత్త రేషన్ బియ్యం సరఫరా చేశారన్న ఎంఈవో-2 రాజ్‌కుమార్

నందివాడ, ఫిబ్రవరి 10: అరిపిరాల హైస్కూల్‌లో మధ్నాహ భోజనం చేసిన తర్వాత విద్యార్థుల్లో కొందరు కడుపునొప్పితో బాధపడ్డారు. శుక్రవారం 56 మంది విద్యార్థులు హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనం చేశారు. అందులో 20మంది విద్యార్థులు కడుపులో నొప్పి అంటూ ఏడ్వడం ప్రారంభించారు. ఉపాధ్యాయులు మాత్రలు వేశారు. అందులో పద్దెనిమిది మందికి నొప్పి తగ్గింది. ఇద్దరికి నొప్పి తగ్గకపోవడంతో వెంటనే వెంకటరామాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. డాక్టర్ ఇంజెక్షన్ చేసి, వైద్యం చేశాక నొప్పి తగ్గడంతో ఇంటికి పంపారు. కలెక్టర్ స్పందించి నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఎంఈవో -2 డేవిడ్ రాజును వివరణ కోరగా..కొత్త రేషన్ బియ్యం పాఠశాలకు సరఫరా చేశారని, వాటితో వండిన అన్నాన్ని తినడంతోనే ఈ ఘటన జరిగిందని తెలిపారు. డాక్టర్ మధును వివరణ కోరగా..తిన్న అన్నం అరగక కడుపులో నొప్పి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాడు - నేడు కింద బడులను అభివృద్ధి చేస్తున్నాం అంటూ గొప్పలు చెప్పుకోవటం తప్ప విద్యార్థుల భోజనానికి నాణ్యమైన బియ్యం సరఫరా చేయటం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నేడు శ్రీకృష్ణదేవరాయ

తెలుగు జైత్రయాత్ర మహోత్సవం

ఘంటసాల, ఫిబ్రవరి 10: శ్రీకాకుళం గ్రామంలోని శ్రీకాకుళేశ్వరస్వామి(ఆంధ్రమహావిష్ణు) దేవస్థానంలో శ్రీకృష్ణదేవరాయ తెలుగు జైత్రయాత్ర మహోత్సవం ఆదివారం ఉదయం 8 గంటల నుంచి గ్రామస్థుల సహకారంతో ప్రారంభమవుతుందని ఆలయ ఈవో ఎన్.ఎస్.చక్రధరరావు తెలిపారు.

ప్రత్యేక కార్యక్రమాలు

ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సంప్రదాయ ముగ్గుల పోటీలు, ఉదయం 9 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం, 11 గంటలకు కూచిపూడి నాట్య అకాడమీకి చెందిన కేవీ జ్యోతి శిష్యబృందంతో కూచిపూడి నాట్యప్రదర్శన, మధ్యాహ్నం 2 గంటల నుంచి చిన్నారులకు ఆటల పోటీలు, తంబోల, హౌసీ పోటీలు, సాయంత్రం 5 గంటల నుంచి ఫ్యాన్సీ డ్రస్ పోటీలు(శ్రీకృష్ణదేవరాయలు, శ్రీకాసుల పురుషోత్తం కవి), వృద్ధ కళాకారులకు సన్మానం, సంగీత విభావరి, పాడుతా తియ్యగా, రాత్రి 6 గంటల నుంచి కె.కె.తరంగిణి ఈవెంట్స్-గుంటూరు సినీ సంగీతం, భక్త రంజని), ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శ్రీకాసుల కృష్ణమరాజుతో మాట్లాడే బొమ్మ, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈవో తెలిపారు.

వృత్తి నైపుణ్య కోర్సుల్లో

15 నుంచి ఉచిత శిక్షణ

ఉంగుటూరు, ఫిబ్రవరి 10: ఆత్కూరు స్వర్ణభారత్‌ట్రస్ట్ ప్రాంగణంలో ఈనెల 15నుంచి వివిధ వృత్తినైపుణ్య కోర్సుల్లో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరదేశి తెలిపారు. హోటల్ మేనేజ్‌మెంట్(స్త్రీ/పురుషులు) నర్సింగ్ (స్త్రీలకు మాత్రమే), డీటీపీ, ఐటీ బేసిక్స్ (స్త్రీ/పురుషులు) కోర్సుల్లో రెండునెలలపాటు ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. 10వ తరగతి వరకు చదివి, 18 నుంచి 35 ఏళ్ల లోపు ఉన్న ఉభయ రాష్ట్రాల్లోని నిరుద్యోగ యువతీ యువకులు అర్హులని తెలిపారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సదుపాయాలు కల్పిస్తామని, శిక్షణానంతరం కోర్సుకు సంబంధించిన మెటీరియల్, సర్టిఫికెట్స్‌తోపాటు ఉద్యోగ, ఉపాధి కల్పనలో తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు పూర్తిపేరు, ఊరు, మండలం, జిల్లా, రాష్ట్రం, ఆధార్, ఫోన్ నెంబర్‌తో పూర్తివివరాలు 9347897922 ఫోన్ నెంబర్‌కు పంపాలని ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరదేశి సూచించారు.

విద్యుదాఘాతంతో

టిప్పర్ డ్రైవర్ మృతి

మైలవరం రూరల్, ఫిబ్రవరి 10: విద్యుదాఘాతంతో మైలవరం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన సాయిరి నరసయ్య (35) అనే టిప్పర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెల్వడంలో బాలకోటేశ్వరస్వామి ఆలయ సమీపంలో శనివారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. వెల్వడం గ్రామంలో రహదారి అభివృద్ధి పనులకు టిప్పర్‌లో కంకర లోడుతో నరసయ్య వచ్చాడు. దానిని అన్‌లోడ్ చేసిన తరువాత లిఫ్టు పూర్తిగా కిందకు దింపకపోవడంతో టిప్పర్ వెనుక భాగం పక్కనే ఉన్న విద్యుత్ వైర్లకు తగిలింది. దాంతో టిప్పర్‌కు విద్యుత్ ప్రసరించింది. డ్రైవర్ సీటులోనే నరసయ్య మృతిచెందాడు. టైర్లు పూర్తిగా కాలిపోయాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	141, 150, 161
చికెన్ విత్ స్కిన్	270
చికెన్ స్కిన్‌లెస్	280

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.30

వైఎస్ఆర్ విగ్రహ ఏర్పాటు పనులపై హైకోర్టు స్టే

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఫిబ్రవరి 10 : అనుమతులు లేకుండా ప్రజారవాణాకు ఆటకం వాటిల్లేలా వేలేరు ఆర్వోబీ వద్ద నిర్మించ తలపెట్టిన వైఎస్ఆర్ విగ్రహ ఏర్పాటు పనులపై శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టే ఉత్తర్వులను జారీ చేసింది. వేలేరు, రేమల్లె, నవోదయ స్కూల్ రోడ్ల కూడలిలో అనధికారికంగా ఏర్పాటు చేస్తున్న వైఎస్సార్ విగ్రహ పనులను తక్షణం నిలుపుదల చేయాలని, ఉత్తర్వులను ఎవరైనా మీరితే కంటెప్ట్ ఆఫ్ కోర్టుగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇకపై ఎటువంటి నిర్మాణ పనులు జరుగకుండా ఆర్ అండ్ బీ సూపరింటెండెంట్ ఇంజనీర్, తహసీల్దార్, వేలేరు గ్రామ పంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

జంక్షన్ ఎస్సై-2గా అర్జమ్మ



సీఐకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్సై

హనుమాన్‌జంక్షన్, ఫిబ్రవరి 10 : జంక్షన్ ఎస్సై -2గా పి. అర్జమ్మ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికలు నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తం గా జరుగు తున్న బది లీల్లో భాగంగా కాకినాడ జిల్లా నుంచి అర్జమ్మ కృష్ణాజిల్లాకు బదిలీపై వచ్చారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి అర్జమ్మను హనుమాన్ జంక్షన్ పీఎస్‌కు నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై -2 తిరుమలరావుకు ఇంకా బదిలీ ఆర్డరు రాలేదు. బాధ్యతలు స్వీకరించిన అర్జమ్మ ముందుగా సీఐ నరసింహమూర్తిని మర్యాద పూర్వకంగా కలిశారు.

కంకిపాడు ఎస్సైగా సందీప్



సీఐకి మొక్కను అందజేస్తున్న ఎస్సై

కంకిపాడు : ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై దృష్టి పెడతానని కంకిపాడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన డి. సందీప్ అన్నారు. ఇటీవల పోలీసు శాఖలో నిర్వహించిన బదిలీల్లో కూచిపూడిఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న సందీప్ కంకిపాడు ఎస్సైగా శనివారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం సీఐ శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిశారు.

పేదలకు దుస్తుల పంపిణీ

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఫిబ్రవరి 10 : సామాజిక అవసరాలతో పాటు పేదలకు సేవలందించడమే రాణా వెల్ఫేర్ సొసైటీ లక్ష్యమని అధ్యక్షుడు సుంకర సాంబ శివరాయల్ అన్నారు. కానుమోలుకు చెందిన రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యదర్శి పార్థసారథి సహకారంతో పేదలకు శనివారం దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పురమ వరప్రసాద్, సుంకర సురేష్ పాల్గొన్నారు.

జగన్ అరాచకాలపై లోకేశ్ శంఖారావం

మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్

ఉయ్యూరు, ఫిబ్రవరి 10 : జగన్మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లుగా చేసిన అరాచక అటవిక పాలనపై నారా లోకేశ్ పూరించిన సింహనాదమే శంఖారావమని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉయ్యూరు ఒకటవ వార్డులో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని వైసీపీ పాలనపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యువగళమే జనగళమై సాగిన నారా లోకేశ్ పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుంద న్నారు. యువత భవిత కోసం గళం వినిపించి భావి తరాలకు బాసటగా రానున్న తరాల నాయకుడుగా ఎదిగిన నారా లోకేశ్ చారిత్రాత్మక పాదయాత్ర నిర్వహించారని కొనియాడారు. కుప్పం నుంచి మొదలైన మహా పాదయాత్ర అంచలంచెలుగా, అవరోధాలను అధికమించి సాగిందని, నిరుద్యోగులకు బాసటగా, నిత్యావసర ధరలతో నరకయాతన అనుభవిస్తున్న ప్రజల అర్తనాదాలు వింటూ వారికి ధైర్యం చెప్పిన నాయకుడిగా నిలిచారన్నారు. పాదయాత్రలో పర్యటించని నియోజకవర్గాలకు శంఖారవం నినాదంతో జగన్ దౌర్జన్యాలు లోకేశ్ తెలియజేయనున్నారని పేర్కొన్నారు. వైసీపీ నేతల భరతం పట్టటానికి యువకెరటం వస్తుందన్నారు. పట్టణ, మండల పార్టీ నాయకులు, తెలుగు మహిళలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.



ఉయ్యూరులో నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీలో మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్

ప్రజలకు భరోసా లోకేశ్ : యార్లగడ్డ

గన్నవరం : ప్రజలకు భరోసా కల్పించేందుకు లోకేశ్ శంఖారావం పూరించారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా ప్రభుత్వం అస్తవ్యస్త విధానల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాల వల్ల రాష్ట్రంలోని నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు నారా లోకేశ్ శంఖారావం యాత్ర చేపట్టారని తెలి పారు. ఇందులో భాగంగా 50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో లోకేశ్ పర్యటించనున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు ఇవ్వనున్న పథకాలు వివరించారు.

మహిళాభ్యున్నతికి టీడీపీ ప్రాధాన్యం

చోడవరం / కోమటిగుంట (కంకిపాడు), ఫిబ్రవరి 10 : మహిళాభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యం ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సతీమణి హేమ అన్నారు. పెనమలూరు మండలంలోని చోడవరంలో శనివారం నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే మహిళలకు రాజ్యాధికారంతో పాటు ఆస్తిలో సమాన హక్కు కల్పించటం జరిగిందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికారాన్ని తెలుగుదేశం పార్టీకి కట్టబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండల మాజీ ఉపాధ్యక్షుడు కోయా ఆనంద్, కలపాల శ్రీధర్, చోడవరపు హేమలత, లింగాల శివ, చాగర్లమూడి రమేష్, గవిరినేని విశ్వేశ్వరరావు, నెప్పల్లి హరీష్, వెలివెల రఘు, మల్లంపాటి సుబ్బారావు, కోలవెన్ను మురళి, కె. రామకృష్ణ, సింహాద్రి కృష్ణవేణి, గవిరినేని సీత, వేములపల్లి రాధిక, యలమంచిలి సుమతి తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు మండలంలోని కోమటిగుంటలో నిర్వహించిన బాబూ ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కుమారుడు బోడె వెంకట్ రామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో ఉద్దండి కుటుంబరావు, జె. నాని, యార్లగడ్డ రాజాబాబు, మోక్షానందం, జి. నాగేశ్వరరావు, లోకాస్, అరవింద్, ఎన్ వెంకటేశ్వరరావు, కె. కిషోర్, డి. చంద్రశేఖర్, దమయంతి, అనీల్, రాజబాబు, గౌతం, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.



చోడవరంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న బోడె హేమ, పక్కన మాజీ వైఎస్ ఎంపీపీ కోయా ఆనంద్



నిర్వాహకులకు విరాళం చెక్కును అందజేస్తున్న పుట్టగుంట సతీష్‌కుమార్

జంక్షన్ లయన్స్ క్లబ్‌కు పుట్టగుంట విరాళం

హనుమాన్‌జంక్షన్, ఫిబ్రవరి 10 : లయనిజం ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పుట్టగుంట హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ పుట్టగుంట సతీష్ కుమార్ స్థానిక లయన్స్ మల్టీ సర్వీస్ సెంటర్ ఆధునీకరణకు రూ.2లక్షలు విరాళం అందజేశారు. శనివారం సెంటర్ నిర్వాహకులు గూడపాటి రత్నశేఖర్, నందిగం స్వామికి అందజేశారు. లయన్స్ జిల్లా గవర్నర్‌గా పనిచేసిన పుట్టగుంట ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి లయనిజంలో కొత్త పుంతలు తీసుకు వచ్చారు. సుదీర్ఘకాలంగా సేవలు అందిస్తున్న స్థానిక లయన్స్ మల్టీ సెంటర్‌లో పుట్టగుంట గతంలో హెల్త్ క్లబ్ కూడా ఏర్పాటు చేశారు. యువతకు ఉపయోగపడే విధంగా ఆధునాతన పరికరాలతో జిమ్‌ని అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా పుట్టగుంటకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ జంక్షన్ పట్టణ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



నూతన కమిటీని అభినందిస్తున్న ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు విద్యాసాగర్

గన్నవరం, ఫిబ్రవరి 10 : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవరపల్లి విద్యాసాగర్ డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో శనివారం ఎస్టీయూ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. మూడేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏ, పీజీ ఎల్ఐ, పీఎఫ్, మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. కొత్త డీఎస్సీలో నూతనంగా ప్రవేశపెడుతున్న అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గౌరవ అధ్యక్షుడు విజెజె వెంకన్న కుమార్ అధ్యక్షుడు మోట్రు ఆనంద్‌కుమార్ ప్రధాన కార్యదర్శి రేమల్లే ఆనంద్‌కుమార్, కోశాధికారి చిమట కృష్ణారావు, మహిళా కార్యదర్శి పెనుమూడి రమాదేవి, దోవారి సురేష్, జిల్లా కౌన్సిలర్ బొకినాల శ్రీధర్, చిమట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పీవీకి
భారతరత్న సముచితం

గన్నవరం, ఫిబ్రవరి 10 : మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు రావటం సముచితమని మాజీ ఎమ్మెల్యే ముసునూరి రత్నబోస్ అన్నారు. స్థానిక విలేకరులతో శనివారం మాట్లాడుతూ, పీవీ నరసింహారావు, ఎంఎస్ స్వామినాథన్‌కు భారతరత్న ప్రకటించటం సంతోషదాయకమని, తెలుగు ఖ్యాతి ముద్దుబిడ్డ బహుభాష కోవిదుడైన పీవీ నరసింహారావు ప్రధానిగా దేశానికి అందించిన సేవలు మరువలేనివన్నారు. ఆర్థిక సంస్కరణతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.

టీడీపీ బ్యానర్ల చించివేత



టీడీపీ నాయకులు కాసన్నేని రాజా ఏర్పాటు చేసిన బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ బ్యానర్‌ను చించేసిన దుండగులు

గన్నవరం, ఫిబ్రవరి 10 : గన్నవరం బోస్‌బొమ్మ సెంటర్, వెంకటేశ్వరస్వామి ఆలయం మలుపు వద్ద టీడీపీ నాయకుడు కాసన్నేని రాజా ఏర్పాటు చేసిన బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ బ్యానర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు చించివేశారు. మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావు ఫొటోలతో పాటు టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను తెలుపుతూ బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. ప్రజలకు ఆకర్షణగా ఉన్న బ్యానర్‌లను చూసి ఓర్వ లేక ఎమ్మెల్యే వంశీ అనుచరులు చించివేశారని టీడీపీ నాయకులు ఆరోపించారు. దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని టీడీపీ నాయకులన్నారు.

బ్యానర్‌లను చించివేయటం దుర్మార్గం : జాస్తి

గన్నవరంలో టీడీపీ జెండా మరోమారు ఎగరనుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపుని తట్టుకోలేక అధికార పక్షం బ్యానర్‌లను చించివేయటం దుర్మార్గమన్నారు. వైసీపీ నాయకులు అవలంబిస్తున్న జిమ్మిక్కులను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేదన్నారు. రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని జాస్తి తెలిపారు.

అగ్ని ప్రమాద కుటుంబాలకు టీడీపీ నేత పరామర్శ

ఉయ్యూరు, ఫిబ్రవరి 10 : ఉయ్యూరు నగర పంచాయతీ పరిధి నాగన్నగూడెంలో ఇటీవల అగ్నిప్రమాదం సంభవించి ఇల్లు, గేదెల చావిడి అందులోని మూడు గేదెలు కాలిపోయి కట్టుబట్టలతో మిగిలిన బాధితులను తెలుగుదేశం పార్టీ నాయకుడు దేవినేని గౌతమ్ శనివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నరసింహారావుకు చెందిన పూరిల్లు, గేదెల చావిడి, అందులో ఉన్న గేదెలు కాలిపోగా బాధితులను గౌతమ్ పరామర్శించి ధైర్యం చెప్పారు. నరేంద్ర, ఎం నాగేంద్ర, అజయ్, శ్రీనివాసరావు, మల్లికార్జునరావు తదితర నాయకులు బాధితులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

డిజిటల్ పేమెంట్స్‌పై అవగాహన



నారయ్యఅప్పారావుపేటలో డిజిటల్ పేమెంట్స్‌పై గృహిణికి అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ఉంగుటూరు, ఫిబ్రవరి 10 : డిజిటల్ చెల్లింపులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి, ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా వుండాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.శ్రీహరిబాబు అన్నారు. తేలప్రోలులోని ఉషారామా ఇంజనీరింగ్ కళా శాలఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పొట్టిపాడు శివారు నారయ్య అప్పారావు పేటలో స్పెషల్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం విద్యా ర్థులు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి డిజిటల్ పేమెంట్స్‌పై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్. నాగరాజు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

దళిత గర్జన విజయవంతం చేయండి

కంకిపాడు, ఫిబ్రవరి 10 : దళిత గర్జన మహాసభను విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు సుదిమళ్ల రవీంద్ర అన్నారు. స్థానిక విలేకరులతో శనివారం ఆయన మాట్లాడుతూ, పెనమలూరు నియోజకవర్గ స్థాయిలో ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ గర్జనకు పెద్ద సంఖ్యలో దళిత సోదరులు హాజరు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎస్. రాజు, పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్ బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేష్, ఇతర టీడీపీ దళిత నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	141, 150, 161
చికెన్ విత్ స్కిన్	270
చికెన్ స్కిన్‌లెస్	280

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 5.30

కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



మచిలీపట్నం టౌన్ : కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజుపేటలో మైనారిటీ నాయకులు బాజానీ సహాయంతో అన్నదానం జరిగింది. టీడీపీ నాయకులు రమేష్, వాజీద్, అమీర్, యాసిన్, గంగ, రఫీ, కొల్లేరు సత్యనారాయణ, మెట్టు సూరిబాబు, మోకా అప్పారావు, కూన పరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని, టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి పునరుద్ధరిస్తామన్నారు.



గుండుపాలెంలో మాట్లాడుతున్న కొల్లు నీలిమ



కమలాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కాగిత



అవనిగడ్డ ఆరో వార్డులో కరపత్రాలు అందజేస్తున్న వెంకట్రామ్

వైసీపీ ప్రభుత్వ మోసాలను గ్రహించండి

• టీడీపీ నేతలు నీలిమ, కాగిత, వెంకట్రామ్

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 10 : వైసీపీ ప్రభుత్వం, సీఎం జగన్ మోసాలను గ్రహించి ప్రజలు టీడీపీకి పట్టం కట్టాలని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కొల్లు నీలిమ మండలంలోని గుండుపాలెం, చిన్నాపురం, పల్లెపాలెం, గరాలదిబ్బ గ్రామాల్లో శనివారం విస్తృతంగా పర్యటించారు. జగన్‌రెడ్డి ప్రజలకిచ్చింది గోరంత అయితే దోచుకున్నది కొండంత అన్నారు. గరాలదిబ్బ ప్రజలు రోడ్డు సమస్యలను చెప్పారు. టీడీపీ, జనసేన అధికారంలోకి రాగానే పల్లెపాలెంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. శిథిలావస్థకు చేరిన తుపాను షెల్టర్‌ను పునర్నిర్మిస్తామన్నారు. మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు లంకే వెంకటేశ్వరరావు, పోలాటితిప్ప సర్పంచ్ మోకా రాజు, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు, తూమాటి బసవయ్య, బొడ్డు శ్రీను, కొక్కిలిగడ్డ నాగరమేష్ తదితరులు పాల్గొన్నారు. **పెడన రూరల్** : బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు వైసీపీ ప్రభుత్వ తీరని అన్యాయం చేసిందని పెడన నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణప్రసాద్ ధ్వజమెత్తారు. నియోజకవర్గ పరిశీలకులు సాదరబోయిన ఏడుకొండలుతో కలిసి కమలాపురంలో శనివారం బాబుష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకుని రాజధాని, పోలవరం నిర్మాణాలను పూర్తి చేసుకుని రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్, శలపాటి ప్రసాద్, శీరం ప్రసాద్, ఉమ్మడిశెట్టి శ్రీరాములు, పంద్రాజు లక్షణ, కొట్టే సుబ్రహ్మణ్యం, గంధం గోపాలకృష్ణ, పుపాకపల నాని, పరసా కామేశ్వరరావు, టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **అవనిగడ్డ** : సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ అన్నారు. అవనిగడ్డ ఆరో వార్డులో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం శనివారం జరిగింది. ఇంటింటికి తిరిగి కరపత్రాలను టీడీపీ, జనసేన నాయకులు పంపిణీ చేశారు. **చల్లపల్లి** : మండల టీడీపీ ఆధ్వర్యంలో చల్లపలలిలల్ల దళితవాడలోని 63వ బూత్ పరిధిలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. టీడీపీ నేతలు ఇంటింటికీ తిరిగి చంద్రబాబు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, లీగల్‌సెల్ నేత కొడాలి మురళి, క్లస్టర్ ఇన్‌ఛార్జి మోర్ల శివ, యూనిట్ ఇన్‌ఛార్జి పటాన్ జిలానీ, షేక్ నబీషోరి, కొడాలి పృథ్వి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **ఘంటసాల** : శ్రీకాకుళంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. శ్రీకాకుళం ఎంపీటీసీ సభ్యుడు తాడికొండ వెంకటేశ్వరరావు, జనసేన, టీడీపీ నాయకులు ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. యూనిట్ ఇన్‌చార్జ్ ఆత్కూరి నాగరాజు, బూత్ ఏజెంట్లు కొల్లా రిచిత్, కోడి శ్రీనివాసరావు, మాదాసు వినయ్, వార్డుసభ్యులు కొడాలి సాంబశివరావు, కొండవీటి శ్రీను, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



చల్లపల్లి దళితవాడలో కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం విఫలం : వేదవ్యాస్



పెడన రూరల్ : మౌలిక సౌకర్యాల కల్పనలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఉప సభాపతి, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ విమర్శించారు. టీడీపీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి నడుపూరు, చేవేంద్ర, ఉప్పలకలవగుంట, చెన్నూరు, ఉరివి, నేలకొండపల్లి, పెనుమల్లి తదితర గ్రామాలలో శనివారం ఆయన పర్యటించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో నడుపూరు, ఉప్పలకలవగుంట గ్రామాలకు సురక్షిత నీటిని అందించడంతో పాటు రోడ్లు నిర్మించామన్నారు. మరోసారి సేవ చేసేందుకు అందరి సహాయ సహకారాలు కావాలని కోరారు. కాగిత పాండురంగారావు, ఊచా వెంకయ్య, మట్టా శివపార్వతి, అడపా లక్ష్మణస్వామి, గరికపాటి చిన్నా, సమ్మెట శ్రీనివాస్, గరికపాటి లక్ష్మీ నరసయ్య, యర్రంశెట్టి శివ, మానేపల్లి శ్రీనివాసరావు, పుల్లేటి దుర్గారావు, దొండపాటి పెదబాబు, యర్రంశెట్టి వాసు, చంటి, నల్లమోతు నాని పాల్గొన్నారు.

మోపర్రులో కుమార్‌రాజా పల్లెబాట



పెదపారుపూడి : సమస్యల్లేని గ్రామాలే లక్ష్యంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని టీడీపీ ఇన్‌చార్జ్ వర్ల కుమార్ రాజా అన్నారు. పల్లెబాట కార్యక్రమంలో భాగంగా మోపర్రులో శనివారం ఇంటింటికి వెళ్లి టీడీపీ చేసిన అభివృద్ధి పనులను, మేనిఫెస్టోను వివరించారు. వైసీపీ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో ప్రజలు గమనించి టీడీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. దూళ్లవానిగూడెంలో పల్లె నిద్ర చేశారు. మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరపనేని వెంకట సత్యనారాయణ, రవికుమార్, కలపాల కిషోర్, జమ్మి బాబు, లెనిన్, కూచిపూడి సుబ్బయ్య, అనిల్, మసిముక్కు రాంబాబు, దానబోయిన వెంకట నారాయణ, గోగం రామారావు పాల్గొన్నారు.

మత్స్యకారులు టీడీపీకి అండగా నిలవాలి



నాగాయలంక : మత్స్యకారులకు సబ్సిడీపై బోట్లు, వలలు అందించింది టీడీపీ ప్రభుత్వమేనని, అండగా నిలిచి గెలిపించాలని నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు పంతాని మురళీధర్‌రావు కోరారు. మత్స్య భవనం వద్ద మత్స్యకారులతో సమావేశమయ్యారు. టీడీపీ నేత, ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు, శ్రీనివాస ప్రసాద్, కర్రి కృష్ణమూర్తి,నాగిడి పోతురాజు, సైకం విజయభాస్కర్, అంద్రాజు ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

ఎస్పీ నయీం అజ్మీ పోలీస్‌స్టేషన్ల సందర్శన



నాగాయలంక పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ అద్నాన్ నయీం అజ్మీ

నాగాయలంక : నాగాయలంక పోలీస్ స్టేషన్‌ని ఎస్పీ అద్నాన్ నయీం అజ్మీ శనివారం సందర్శించారు. సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ స్టేషన్ల వివరాలు, గ్రామాల్లో శాంతి భద్రతలను ఎస్సై ఎం.సుబ్రహ్మణ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎస్సై సుబ్రహ్మణ్యం గౌరవ వందనం చేసి ఆహ్వానించారు. శ్రీరామ పాదక్షేత్రం పుష్కరఘాట్‌ని సందర్శించారు. డీఎస్పీ పి.మురళీధర్, సీఐ త్రినాథ్ ఉన్నారు. **మోపిదేవి** : మోపిదేవి పోలీస్ స్టేషన్ భవనాన్ని ఎస్పీ నయీం అజ్మీ శనివారం పరిశీలించారు. త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. డీఎస్పీ మురళీధర్, సీఐలు త్రినాథ్, నాగ ప్రసాద్, ఎస్సైలు సత్యనారాయణ, చిన్నబాబు ఉన్నారు.

నెల్లూరు ప్రమాదంలో ఏసుపురం యువకుడి మృతి?

నాగాయలంక : నెల్లూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏసుపురం గ్రామానికి చెందిన కొప్పాడి తమ్మిస్వామి (26) మృతి చెందినట్లు తెలియవచ్చింది. తమ్మిస్వామి తమిళనాడులోని ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు. హైదరాబాద్‌లోని బంధువులను చూసేందుకు తమిళనాడు నుంచి బస్సులో వస్తుండగా నెల్లూరు వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందినట్లు తెలిసింది.

గుడివాడ ట్రాఫిక్ ఎస్సైగా గరగారావు



గుడివాడ : గుడివాడ ట్రాఫిక్ ఎస్సైగా అడపా గరగారావు శనివారం బాధ్యతలు చేపట్టారు, తూర్పుగోదావరి జిల్లా నుంచి బదిలీపై గుడివాడకు వచ్చారు. ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపడతానని గరగారావు తెలిపారు.

మృతుడి కుటుంబానికి దళిత సంఘాల బాసట



గుడివాడ : సకాలంలో వైద్యం అందక మృతి చెందిన దళిత యువకుడు డోకల కనకరత్నం కుటుంబానికి దళిత సంఘాలు అండగా నిలబడటంతో న్యాయం జరిగిందని మాజీ మంత్రి కరారి ఈశ్వర్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం కనకరత్నం కుటుంబసభ్యులకు నష్టపరిహారం అందజేశారు. పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కోడిపందేల రాయుళ్ల అరెస్టు

పమిడిముక్కల, ఫిబ్రవరి 10 : మర్రివాడలో కోడిపందేలపై శనివారం పోలీసులు దాడి చేసి 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద రూ. 6,020 నగదు, కోడిపుంజు, రెండు కత్తులు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

సమస్యాత్మక గ్రామాల్లో పోలింగ్‌పై అవగాహన

కూచిపూడి : ఎన్నికల నేపథ్యంలో మొవ్వ మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో పోలింగ్‌పై కూచిపూడి ఎస్సై టి.శ్రీనివాస్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికలు ప్రశాంతంగా, సక్రమంగా జరిగే విధంగా ప్రజలందరూ సహకరించాలని కోరారు. మొవ్వ, మొవ్వపాలెం, వేములమడ, కోసూరు, కాజ, మందపాలెం గ్రామాల్లో ఎస్సై పర్యటించారు.

ఆర్టీసీ సిబ్బంది రక్తదానం



మచిలీపట్నం టౌన్ : రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆర్టీసీ డిస్పెన్సరీలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ శిబిరాన్ని ప్రారంభించారు. మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ, ఉయ్యూరు, గన్నవరం డిపోల డ్రైవర్లు, కండక్టర్లు శిబిరంలో పాల్గొన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ బాలాజీ, కార్యదర్శి శంకరనాథ్, కోశాధికారి రామ్‌బాలాజీ, డాక్టర్ హనుమంతయ్య, డాక్టర్ విజయాసింగ్ పాల్గొన్నారు.

రాజకీయ నిఘంటువు పీవీ



మచిలీపట్నం టౌన్ : పీవీ నరసింహారావు నేటి రాజకీయ నాయకులకు నిఘంటువు అని, ఆయనకు భారతరత్న ప్రకటించడం ఎంతో ఉదాత్తమని మాజీ డిప్యూటీ స్పీకర్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. పార్క్ వద్ద పీవీ విగ్రహానికి వేదవ్యాస్ శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీవీతో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందన్నారు. ఫణికుమార్, చిలంకుర్తి పృథ్వీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఏ.ఆర్.కె. మూర్తి, వింజమూరి శివరాం, మోపర్తి సుబ్రహ్మణ్యం, ఆర్.వి.ఎస్. మురళీధర్, సింగరాజు, గోవర్ధన్, పి.వి. ఫణికుమార్, జమ్మలమడక సేతురామయ్య, శర్మ, కానుకొలను ఫణికిరణ్, భవిష్య, సింగరాజు దివాకర్, దిట్టకవి వెంకటేశ్వరరావు, కాపవరపు చంద్రశేఖర్ పాల్గొన్నారు.